క్లుప్తంగా

సీఎం జగన్‌తోనే పేదలకు న్యాయం



పార్టీ నేతలతో ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, కోఆప్షన్ సభ్యుడు మున్నుల జాన్

ఏలూరు టౌన్: దెందులూరులోని సహారా గ్రౌండ్స్‌లో ఈనెల 3న నిర్వహించే సీఎం జగన్ సిద్ధం ఎన్నికల సన్నాహక సభను వైఎస్సార్ సీపీ నేతలు, క్యాడర్ విజయవంతం చేయాలని ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు కోరారు. ఏలూరు 47వ డివిజన్‌లో నగర కోఆప్షన్ సభ్యుడు మున్నుల జాన్‌గురునాథ్ అధ్యక్షతన గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల ఎనిమిది నెలల కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ స్వయంగా చూశారని, ఆయనతోనే పేదలకు మేలు చేకూరుతుందని చెప్పారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఎన్నికల మేనిఫెస్టోను నూరుశాతం అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అన్నారు. సమావేశంలో పార్టీ నేతలు, గృహసారథులు, వలంటీర్లు, పార్టీ శ్రేణులు ఉన్నారు.

తహసీల్దార్ సోమశేఖర్‌కు పదోన్నతి



కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌కు మొక్కను అందిస్తున్న సోమశేఖర్

ఏలూరు(మెట్రో) : ఏలూరు అర్బన్ మండలం తహసీల్దార్ బి.సోమశేఖర్‌కు పదోన్నతి లభించింది. డిప్యూటీ కలెక్టర్ హోదాలో ప్రభుత్వం పదోన్నతి కల్పిస్తూ ఏలూరు జిల్లా సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గురువారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. సోమశేఖర్‌కు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.

ఎంసీసీ విధులపై అవగాహన



మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ విజయరాజు

ఏలూరు(మెట్రో): ఎన్నికల నిర్వహణలో ఎంసీసీ అతి ముఖ్యమైనదని డీఆర్‌డీఏ పీడీ ఆర్ విజయరాజు అన్నారు. స్థానిక కలెక్టరేట్ గోదావరి మీటింగ్ హాల్లో గురువారం నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు ఎన్నికల విధానం, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) విధులపై జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్, పథక సంచాలకులు విజయరాజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ నిబంధనలు తప్పక పాటించాలని అన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో నిష్పక్షపాతంగా, నిజాయతీగా వ్యవహరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.సోమశేఖర తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి రివిజన్ టెస్ట్ పరీక్షలు

ఏలూరు టౌన్: ఏలూరు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విజయకేతనం రివిజన్ టెస్ట్–1 పరీక్షలను ఈనెల 2వ తేదీ నుంచి నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని డీఈఓ పి.శ్యామ్‌సుందర్ తెలిపారు. ఈనెల 2న ఉదయం 10 నుంచి 12 గంటల వరకు తెలుగు, మధ్యాహ్నం 2 నుంచి 4 వరకు గణితం, 3న ఉదయం 10 నుంచి 12 గంటల వరకు హిందీ, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు ఫిజికల్, నేచురల్ సైన్స్, 5న ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ఇంగ్లిష్, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు సోషల్ పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

సీఎం జగన్ 'సిద్ధం' సభకు ముస్తాబు

- రోడ్ల వెంబడి ఫ్లెక్సీల ఏర్పాటు
- క్యాడర్‌లో ఉత్సాహం
- ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే నాని



దెందులూరులో ఏలూరు జాతీయ రహదారిపై ముస్తాబైన సిద్ధం సభా ప్రాంగణం



సిద్ధం సభా ప్రాంగణంలో ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు నాని, ఎంపీ అభ్యర్థి సునీల్‌కుమార్

ఏలూరు టౌన్: ఏలూరు జిల్లా దెందులూరు సహారా గ్రౌండ్స్‌లో సిద్ధం సభతో జన సునామీలో ప్రతిపక్షాలు కొట్టుకుపోతాయంటున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సార్వత్రిక ఎన్నికల సన్నాహక సిద్ధం భారీ సభకు ఏలూరు నియోజకవర్గంలో పార్టీ నేతలు, క్యాడర్ సన్నద్ధమయ్యారు. సీఎం జగనన్న భారీ సభతో ప్రతిపక్షాల పార్టీలకు దిమ్మతిరిగేలా తమ సత్తా చాటేందుకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు సై అంటున్నాయి. తమ అభిమాన నాయకుడు పార్టీ అధ్యక్షుడు జగనన్న ఏలూరు జిల్లాకు రానుండటంతో అభిమానుల్లో జోష్ నెలకొంది. దెందులూరు నియోజకవర్గంలో ఈనెల 3న నిర్వహించే సిద్ధం సభను సూపర్ సక్సెస్ చేసేందుకు ఏలూరు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు ఆళ్లనాని ప్రత్యేక దృష్టి సారించారు. ఏలూరు నగరంలోని 50 డివిజన్ల పరిధిలోని కార్పొరేటర్లు, పార్టీ ముఖ్యనేతలతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించారు.

నగరంలో జోష్

ఏలూరు నగరంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనతో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. వైఎస్సార్ సీపీ శ్రేణులు జగనన్న రాక కోసం వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. నగరంలోని ప్రధాన రహదారుల్లో సీఎం జగన్ సిద్ధం ఫ్లెక్సీలను, కొత్త బస్టాండ్ ప్రాంతంతోపాటు, పలుచోట్ల సిద్ధం అంటూ భారీ హోర్డింగులు సైతం ఏర్పాటు చేశారు. దీంతో వైఎస్సార్ సీపీ అప్పుడే సార్వత్రిక ఎన్నికలకు సిద్ధమైందని, ప్రతిపక్షాలు అభ్యర్థులను కూడా ప్రకటించలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



కొత్తబస్టాండ్ సమీపంలో భారీ హోర్డింగ్

సభ ప్రాంగణంలో రెడీ

ఏలూరు శివారు ఆశ్రం కళాశాల జంక్షన్ సమీపంలో దెందులూరు నియోజకవర్గం పరిధిలో సహారా గ్రౌండ్స్‌లో సిద్ధం భారీ సభకు ఏర్పాట్లు యుద్ధప్రాతిపదికన చేస్తున్నారు. సభకు లక్షలాదిమంది పార్టీ నేతలు, అభిమానులు, కార్యకర్తలు వస్తారనే అంచనాతో భారీ గ్యాలరీలు ఏర్పాటుచేస్తున్నారు. క్యాడర్ సమీపంలోకి వచ్చి అభివాదం చేసేందుకు ప్రత్యేకంగా ఫ్యాన్ గుర్తులా ర్యాంపును సైతం ఏర్పాటు చేయటం విశేషం.



ఏలూరు నగరంలో రోడ్డు డివైడర్ మధ్య ఏర్పాటుచేసిన సిద్ధం సభ ఫ్లెక్సీలు

పార్టీ జిల్లా అధ్యక్షుడు నాని పర్యవేక్షణ

సిద్ధం సభకు ఏర్పాట్లను వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆళ్ల నాని పర్యవేక్షిస్తున్నారు. ఏలూరు జిల్లాలో నుంచి భారీ ఎత్తున పార్టీ క్యాడర్ తరలివస్తుండగా ఏర్పాట్లపై నాని ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌తో కలిసి సభా ప్రాంగణంలో ఏర్పాట్లును పరిశీలిస్తున్నారు. ఏలూరు మేయర్ నూర్జహాన్, కోఆప్షన్ సభ్యులు పెదబాబు, ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్‌బాబు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవి, పార్టీ జిల్లా కోశాధికారి మంచెం మైబాబు, కోఆప్షన్ సభ్యుడు మున్నుల జాన్‌గురునాథ్, క్లస్టర్–1 అధ్యక్షుడు సుంకర చంద్రశేఖర్, కార్పొరేటర్లు, పార్టీ నేతలకు కీలక బాధ్యతలు అప్పగించారు.

పథకాల అమలు తీరుపై సమీక్ష



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

ఏలూరు(మెట్రో): విజయవాడ ఏపీ సెక్రటేరియట్‌లోని సీఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం రెవెన్యూ, రీసర్వే మూడో దశ, ఇనామ్, అసైన్డ్ భూములు, స్త్రీ, శిశు సంక్షేమం, ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ పథకం, ఆరోగ్యం, వైద్యం, కుటుంబ సంక్షేమం, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, పీఆర్డీ, ఎన్ఆర్‌ఈజీఎస్, కరువు మండలాల్లో వేతన ఉత్పత్తి, తాగునీరు, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు, సీసీటీవీ ప్రాజెక్టు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి సమీక్షించారు. ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియేట్ పరీక్షల నిర్వహణకు పటిష్ఠ ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లాలో 35,949 మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు 50 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాకు ఇప్పటి వరకు అందిన 3,52,275 కొత్త ఆరోగ్యశ్రీ కార్డుల్లో 2,62,326 కార్డులు పంపిణీ చేశామన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో డీఎంహెచ్ఓ ఎస్ శర్మిష్ఠ, ఐసీడీఎస్ పీడీ పద్మావతి, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ రాజీవ్, డీఈఓ శ్యాంసుందర్, డీవీఈఓ బి.ప్రభాకరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా అభివృద్ధి పనులు



5వ డివిజన్‌లో శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాని, నూర్జహాన్, బొద్దాని

- రూ.3.12 కోట్ల పనులకు శంకుస్థాపన
- ఎమ్మెల్యే ఆళ్ల నాని

ఏలూరు టౌన్: ఏలూరు నియోజకవర్గంలో సంక్షేమ పథకాలతో పాటు ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులను శరవేగంగా చేపడుతున్నామని ఏలూరు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు ఆళ్ల నాని అన్నారు. ఏలూరు నగరంలోని నాలుగు డివిజన్ల పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఆయన మేయర్ షేక్ నూర్జహాన్‌తో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. ఏలూరు వన్‌టౌన్ 5వ డివిజన్‌లో రూ.70 లక్షల అంచనా వ్యయంతో ఏడు సీసీ డ్రెయినేజీలు, 13 సీసీ రోడ్లు, 20వ డివిజన్‌లో రూ.90 లక్షల నిధులతో ఏడు సీసీ డ్రెయిన్లు, 17 సీసీ రోడ్లు, 33వ డివిజన్‌లో రూ.52.44 లక్షల వ్యయంతో నాలుగు సీసీ డ్రెయిన్లు, తొమ్మిది సీసీ రోడ్లు, 34వ డివిజన్‌లో రూ.1 కోటి అంచనా వ్యయంతో నాలుగు సీసీ డ్రెయిన్లు, 20 సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ ఏలూరు నియోజకవర్గంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతుల మేరకు అనేక ప్రాంతాల్లో వందలాదిగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ఇప్పటికే ఏలూరు నగరంలో సుమారుగా 200లకు పైగా పనులు శరవేగంగా కొనసాగుతున్నట్టు చెప్పారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో సచివాలయానికి రూ.40 లక్షల మేర నిధులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంజూరు చేశారని, వీటిని మౌలిక సదుపాయాలకల్పనకు వినియోగిస్తున్నామని తెలిపారు. ఏలూరు నగరంలో గురువారం సుమారుగా రూ.3.12 కోట్ల నిధులతో 22 సీసీ డ్రెయిన్లు, 59 సీసీ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపనలు చేశామన్నారు. ఈ పనులన్నీ త్వరలోనే ప్రారంభించి యుద్ధప్రాతిపదికన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని నాని చెప్పారు. కార్యక్రమాల్లో ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, నగర డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్‌బాబు, కార్పొరేటర్లు గూడూరి ఆదిలక్ష్మి, కత్తిరి రామ్మోహనరావు, యర్రంశెట్టి సుమన్, ఇమ్మానుయేల్ జయకర్, పార్టీ నాయకులు గూడూరి ప్రసాద్, నగర కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, పార్టీ నేతలు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.



34వ డివిజన్‌లో శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాని, మేయర్ నూర్జహాన్

సంక్షేమ సారథి జగన్‌కు అండగా నిలుస్తాం

- సీఎంకు వృద్ధుల ఆశీర్వాదాలు
- సిద్ధం విజవంతానికి డివిజన్లలో కార్యక్రమాలు

ఏలూరు టౌన్: పేదల సంక్షేమానికి కృషిచేస్తోన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తమవంతు అండగా నిలుస్తామని, జగన్ కోసం తామంతా సిద్ధమని ఏలూరు టూటౌన్ 43వ డివిజన్‌లోని అవ్వాతాతలు, వికలాంగులు, వితంతువులు, యువత ముక్తకంఠంతో చెబుతున్నారు. ఎమ్మెల్యే ఆళ్ల నాని నాయకత్వంలో డివిజన్ ఇన్‌చార్జి జనపరెడ్డి కృష్ణ, గొంతిన రామకృష్ణ, డివిజన్ అధ్యక్షులు వెల్లంకి రాజు, సన్నీరాయుడు, రిజ్వాన్ ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. దెందులూరు నియోజకవర్గంలో ఈనెల 3న నిర్వహించే సిద్ధం ఎన్నికల సన్నాహక భారీ సభ విజయవంతానికి ఏలూరులోని ప్రతి డివిజన్‌లోనూ పార్టీ శ్రేణులు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 43వ డివిజన్‌లో వృద్ధులు, వికలాంగులు, మహిళలు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటాలతో కూర్చొని జై జగన్ అంటూ నినదించారు.తమ కుటుంబాలను సంక్షేమ పథకాలతో ఆదుకుంటున్న జగన్‌బాబును మళ్లీ గెలిపించుకుంటామని తెలిపారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా జగన్‌కే ఓట్లు వేస్తామని వారంతా చెబుతున్నారు. ఈ సందర్భంగా అనారోగ్యానికి గురైన పాతాళ రమణమ్మకు సన్నీ నాయుడు, రిజ్వాన్ రూ.3 వేల ఆర్థిక సాయం అందజేశారు.



వృద్ధురాలు రమణమ్మకు ఆర్థిక సాయం అందిస్తున్న నాయకులు సన్నీరాయుడు, రిజ్వాన్, పార్టీ నాయకులు

సొంతింటి కల నెరవేరింది



నాకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన అనంతరం ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని ఆధ్వర్యంలో సొంతింటి కల సాకారమైంది. నా కుటుంబానికి సొంతంగా ఇల్లు కట్టుకోవాలని అనుకున్నా ఆర్థిక పరిస్థితుల వల్ల సాధ్యం కాలేదు. ఈ ప్రభుత్వంలో నాకు ఇల్లు రావటం సంతోషంగా ఉంది. వికలాంగుల పెన్షన్ కూడా వస్తోంది.

– అన్నపూర్ణ, ఏలూరు టూటౌన్

నా కుటుంబానికి చేయూత



సీఎం వైఎస్ జగన్ సంక్షేమ పథకాలతో పేదల కుటుంబాలను ఆదుకుంటున్నారు. నాకు గత నాలుగేళ్లుగా రూ.18,750 చేయూత అందుతోంది. డ్వాక్రా రుణమాఫీలో ఆసరా పథకం, వితంతు పెన్షన్, నా కుమార్తెకు వికలాంగుల పెన్షన్ ఇస్తున్నారు. సీఎం జగన్ మేలు ఈ జన్మలో మర్చిపోలేను. ఆయనకు మహిళలు అండగా ఉంటారు.

– బండి అచ్యుతాంబ, 43వ డివిజన్

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి



ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న రవాణా శాఖ అధికారులు

ఏలూరు టౌన్: వాహనదారులు విధిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఏలూరు రవాణా శాఖ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ జి.స్వామి అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఏలూరు నగరంలోని కొత్త బస్టాండ్ సమీపంలోని ఆటో స్టాండ్‌లో గురువారం ఆటో డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఆటోలు, కార్లు, మోటారు సైకిళ్లపై ప్రయాణించే వారు తప్పకుండా వాహన పత్రాలను, డ్రైవింగ్ లైసెన్సులను కలిగి ఉండాలన్నారు. వాహనాల ఫిట్‌నెస్‌ను నిత్యం పరీక్షించుకుంటూ ఉండాలని, వాహన రిజిస్ట్రేషన్, ట్యాక్స్‌లు సక్రమంగా ఉండేలా సరి చూసుకోవాలని సూచించారు. రోడ్డుపై వాహనానికీ వాహనానికీ మధ్య సుమారుగా 20 మీటర్ల దూరం ఉండేలా చూసుకోవాలన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు అజ్మీరా బద్దు, సిబ్బంది, ఆటో డ్రైవర్లు ఉన్నారు.

● పింఛన్ పంపిణీ



ఏలూరు జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి పింఛన్ల పంపిణీ కార్యక్రమం గురువారం తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు కొనసాగింది. వాలంటీర్లు ప్రతి ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ పెన్షన్ కానుక వృద్ధులు, వికలాంగులకు పంపిణీ చేశారు. ఏలూరు నగరంలోని వాకాడ మాణిక్యమ్మకు వాలంటీర్ కె.సూర్యకుమారి వద్ధాప్య పింఛన్ అందిస్తున్న దృశ్యమిది.

– సాక్షి, ఫొటో గ్రాఫర్ / ఏలూరు

పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు సిద్ధం చేయండి

పెదపాడు : మండలంలోని ప్రాథమిక పాఠశాలల్లో రాబోయే ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఎంపీడీఓ జె.తేజరతన్ ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పెదపాడు మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్ని ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఆయన సమావేశం నిర్వహించారు. 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు నూరు శాత ఉత్తీర్ణత సాధించాలని, 10 పాయింట్లు సాధించేలా శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఎంఈఓలు నర్సింహమూర్తి ,డీవీ రమణ మాట్లాడుతూ నాడు నేడు పనులు పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. రివాల్వింగ్ ఫండ్ పూర్తి స్థాయిలో ఖర్చుచేయాలన్నారు. మధ్యాహ్న భోజనం అమలు పక్కాగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	33
ఏలూరు –బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	20.15	30
ఏలూరు – బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.00	44
ఏలూరు – బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.30	22
ఏలూరు – తిరుపతి(ఇంద్ర)	19.00	32

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్ఈఎల్	21.45	4820	23
ఏలూరు –బీహెచ్ఈఎల్ వయా కే.కోట	19.30	4796	29
ఏలూరు –బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	25
ఏలూరు –బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	29
ఏలూరు –ఈసీఐఎల్	22.30	4814	47
ఏలూరు – విశాఖపట్నం	12.00	4840	34
ఏలూరు – తిరుపతి	16.00	4830	37

20 నుంచి నరసింహుని కల్యాణోత్సవాలు

ద్వారకాతిరుమల: శ్రీవారి దేవస్థానం దత్తత ఆలయమైన ఐఎస్ జగన్నాధపురంలో సుందరగిరిపై కొలువైన స్వయం భూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దివ్య కల్యాణ మహోత్సవాలు ఈనెల 20 నుంచి 25 వరకు నిర్వహించనున్నట్టు ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావు తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా 20న ఉదయం స్వామి, అమ్మవార్లను పెండ్లికుమారుడు, పెండ్లికుమార్తెలుగా ముస్తాబు చేస్తారు. 22న ఉదయం కొండ కింద కల్యాణ మండపంలో స్వామి దివ్య కల్యాణ మహోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహిస్తారు. 23న సాయంత్రం గ్రామోత్సవం, 24న పంచామృతాభిషేకాలు, చందనోత్సవం, పూర్ణాహుతి వేడుకలు చేశారు. 25న జరగనున్న ద్వాదశ కోవెల ప్రదక్షిణలు, శ్రీ పుష్ప యాగోత్సవంతో ఉత్సవాలు పరిసమాప్తం అవుతాయని ఈఓ తెలిపారు.

నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళం

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు గురువారం ఏలూరుకు చెందిన గరికిపాటి శ్రీదేవి లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఆమె కుటుంబ సభ్యులతో కలిసి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.

కోటివీరయ్యకు నివాళి



కోటి వీరయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సంఘ నాయకులు

ఏలూరు టౌన్: ఏలూరు కర్ణభక్తుల సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘ రాష్ట్ర నాయకులు శ్రీశైలం, కోటప్పకొండ నిత్యాన్నదాన సత్రం వ్యవస్థాపక అధ్యక్షుడు, 18 ఉపకులాల వీవర్స్ యూనిటైడ్ ఫ్రంట్ మాజీ అధ్యక్షుడు శలా కోటివీరయ్య సంతాప సభ నిర్వహించారు. ఏలూరు బాలాజీ నగర్‌లోని శలా నాగ కోటేశ్వరరావు కల్యాణ మండపంలో కమిటీ అధ్యక్షుడు వీరా జగదీష్ ఆధ్వర్యంలో కోటివీరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వీవర్స్ ఉపకులాల అభ్యున్నతికి, శ్రీశైలం, కోటప్పకొండ నిత్య అన్నదాన సత్రం నిర్వహణలో ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు తమ్మా శివశంకర్, కోటినాధం కనకలింగేశ్వరరావు, నిశ్శ నాగేశ్వరరావు, పొన్నా కోటేశ్వరరావు, సిద్దాని నాగసూర్యనారాయణ, వీరా రమేష్, అందే బసవకోటయ్య, సిద్దాని ప్రసాద్, అందే నాగయ్య, నాగు, జగదీష్, వీరా, సోమసుందరం, సత్యనారాయణ, రుద్రాక్షల కోటి సూర్యారావు, వాసా కుమార్‌రాజా, వీరయ్య కుటుంబ సభ్యులు శలా రాజాబాబు, డాక్టర్ శలా కృష్ణారావు తదితరులున్నారు.